
కొత్త పంచాయతీలు ఏర్పాటయ్యేనా !

- గత ప్రభుత్వ హయాంలో వివరాల సేకరణ
- ఆశగా ఎదురు చూస్తున్న ప్రజలు

మర్రిగూడ: సంక్షేమ ఫలాలు ప్రజలకు మరింత చేరువ కావాలంటే ఆవాస గ్రామాలను గ్రామ పంచాయతీలుగా మార్చాలని గత ప్రభుత్వం నిర్ణయించింది. ఆ క్రమంలో రాష్ట్రంలో అనేక ఆవాస గ్రామాలను ప్రభుత్వం నూతన గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసింది. అయితే ఇంకా కొన్ని ఆవాస గ్రామాలను గ్రామ పంచాయతీలుగా మార్చాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. మర్రిగూడ మండల పరిధిలో 2018 వరకు 16 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. బీఆర్ఎస్ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి రాగానే కమ్మగూడ, కొట్టాల, వెంకేపల్లి, రాజాపేటతండాలను నూతన గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసింది. దీంతో మర్రిగూడ మండలంలో మొత్తం 20 గ్రామ పంచాయతీలు అయ్యాయి. అయితే నూతనంగా ఏర్పాటైన గట్టుప్పల్ మండలానికి.. మర్రిగూడ మండలం నుంచి నామాపురం, అంతంపేట గ్రామాలతోపాటు, సోమరాజుగూడ ఆవాస ప్రాంతాన్ని కేటాయించారు. వీటిని తొలగించిన అనంతరం మర్రిగూడ మండలంలో 18 గ్రామపంచాయతీలు మిగిలాయి.



ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు..

మర్రిగూడ మండలంలో మరో రెండు నూతన గ్రామ పంచాయతీలు ఏర్పాటు చేయాలని అధికారులు, ప్రజాప్రతినిధులు గతంలోనే కసరత్తు మొదలుపెట్టారు. గత సంవత్సరం ఆగస్టు మాసంలో నివేదికలు తయారు చేసి రాంరెడ్డిపల్లి పరిధిలోని తానేదారుపల్లి, వట్టిపల్లి పరిధిలోని బట్లపల్లి గ్రామాలను నూతన గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయాలని జిల్లా అధికారులకు ప్రతిపాదనలు పంపినట్లు ప్రాథమిక సమాచారం.

తానేదారుపల్లి..

తానేదారుపల్లి గ్రామం రాంరెడ్డిపల్లి గ్రామ పంచాయతీకి ఒక కిలోమీటర్, మర్రిగూడ మండల కేంద్రానికి 4 కి.మీ దూరంలో ఉంటుంది. 900 మంది జనాభా..689 మంది ఓటర్లు ఉన్నారు. ఈ గ్రామానికి కనీసం బస్సు సౌకర్యం కూడా లేదు. ప్రజలు రాంరెడ్డిపల్లికి వచ్చి బస్సు ఎక్కాల్సిందే.

బట్లపల్లి..

అత్యధికంగా ఫ్లోరైడ్ కలిగిన గ్రామం బట్లపల్లి. ఫ్లోరైడ్ నీరు తాగి ప్రజలు అవస్థలు పడుతున్నారు. ఈ గ్రామం వట్టిపల్లి గ్రామ పంచాయతీకి రెండున్నర కి.మీ, మర్రిగూడ మండల కేంద్రానికి 4 కి.మీ దూరం ఉంటుంది. గ్రామంలో 450కుపైగా మంది జనాభా, ఓటర్లు 333 మంది ఉన్నారు. ఆవాస గ్రామాలకు సరిపడా నిధులు లేక అభివృద్ధి పనులు ఆశాజనకంగా జరగడం లేదని ఆయా గ్రామ ప్రజలు పేర్కొంటున్నారు. కొత్త ప్రభుత్వంలో అయినా తమ గ్రామాలు నూతన గ్రామ పంచాయతీలుగా ఏర్పాటవుతాయని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలి



2018లోనే మా గ్రామాన్ని నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాల్సింది. 900 పైగా జనాభా ఉంటే గ్రామ పంచాయతీగా ఎందుకు ఏర్పాటు చేయలేదో అర్థం కాలేదు. కాంగ్రెస్ ప్రభుత్వమైనా కొత్త గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేసి అభివృద్ధికి సహకరిస్తే బాగుంటుంది.

–అబ్బనగోని రామకృష్ణ, తానేదారుపల్లి

తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం



మా బట్లపల్లి గ్రామం నుంచి వట్టిపల్లి గ్రామ పంచాయతీకి వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. మా గ్రామాన్ని నూతన గ్రామ పంచాయతీ చేస్తే ప్రజల ఇబ్బందులు తొలుగుతాయి. అధికారులు నూతన గ్రామ పంచాయతీల ఏర్పాటుకు సహకరించి గ్రామాలను అభివృద్ధి చేయాలి.

–దుబ్బ మల్లేష్, బట్లపల్లి

ప్రభుత్వ ఆదేశాల మేరకే నూతన గ్రామ పంచాయతీల ఏర్పాటు



ప్రభుత్వం ఆదేశాల మేరకు నూతన గ్రామ పంచాయతీల ఏర్పాటు సాధ్యమవుతుంది. పంచాయతీరాజ్ చట్టం ప్రకారం ఆ వెసులుబాటు ఉంటుంది. ప్రభుత్వం ఆదేశిస్తే నూతన గ్రామ పంచాయతీలకు ప్రతిపాదనలు పంపుతాం.

–జె.వెంకటేశ్వర్‌రావు, ఎంపీడీఓ

ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలి


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల

మర్రిగూడ: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానికంగా ఓ ఫంక్షన్‌హాల్‌లో మర్రిగూడ, నాంపల్లి మండలాల బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోటకూరి శంకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ గెలుపోటములు సహజమని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిత్యం ప్రజల్లోనే ఉంటానని పేర్కొన్నారు. ప్రజలకు మంచి చేసే ఏ పథకానికైనా తాము సహకరిస్తామన్నారు. కాగా మండల కేంద్రంలోని ముస్లీంల ఖబరస్తాన్ దారి నిర్మాణానికి సీడీపీ నిధులు రూ.5లక్షలు కేటాయిస్తామని చెప్పడంతో ఆ పనులను సకాలంలో పూర్తి చేసినప్పటికీ నేటికీ బిల్లులు ఎందుకు అందలేదని బీఆర్ఎస్ మండల ప్రచార కార్యదర్శి కొలుకులపల్లి యాదయ్య సమావేశంలో మాజీ ఎమ్మెల్యేను ప్రశ్నించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి, ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి, జెడ్పీటీసీ పాశం సురేందర్ రెడ్డి, మాల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దంటు జగదీశ్వర్, మాజీ ఎంపీపీ అనంతరాజుగౌడ్, ఏడుదొడ్ల రవీందర్‌రెడ్డి, మునగాల నారాయణరావు, మునగాల వెంకటేశ్వర్‌రావు, సర్పంచ్ నల్ల యాదయ్య, సిలివేరు విష్ణు, ఊరిపక్క నగేష్, ఐతగోని వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

స్వెటర్ల పంపిణీ


స్వెటర్లను పంపిణీ చేస్తున్న కంజర శ్రీను

నల్లగొండ టూటౌన్ : పంచగిరీష ఆర్కెస్ట్రా భజన బృందం, కంజర శ్రీను గురుస్వామి ఆధ్వర్యంలో శుక్రవారం నల్లగొండ పట్టణంలోని లెప్రసీ కాలనీలో కుష్ఠు వ్యాధిగ్రస్తులకు, అనాథలకు స్వెటర్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హరి, సురేష్, రాజు, సాయి, భరత్, సునీల్, మాలధారులు తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ నివారణపై కళాజాతా

కనగల్ : మండలంలోని రేగట్టె గ్రామంలో శుక్రవారం నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్ తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ సహకారంతో హెచ్ఐవీ, ఎయిడ్స్ వ్యాధి నిర్మూలనపై అభినవ ఆర్ట్స్ అకాడమీ కళాబృందం సభ్యులు పల్లె సుద్దులు, కళాజాతా ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జయకుమార్, పరమేష్, లింగస్వామి, ప్రవీణ్, నరసింహ, శైలజ పాల్గొన్నారు.

సాందీప్ విద్యార్థుల ప్రతిభ

నల్లగొండ టూటౌన్: గత ఏడాది అక్టోబర్‌లో నిర్వహించిన అంతర్జాతీయ సైన్స్ పరీక్షలో నల్లగొండ పట్టణంలోని సాందీప్ హైస్కూల్‌కు చెందిన 18 మంది విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చి బంగారు పతకాలు సాధించారని పాఠశాల వ్యవహర్త జి.సత్యనారాయణరెడ్డి తెలిపారు. విద్యార్థులను శుక్రవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఘనంగా సత్కరించారు.

అయోధ్య శ్రీరాముడి అక్షింతల పంపిణీ


చండూరులో అక్షింతలను అందజేస్తున్న గంగిడి మనోహర్‌రెడ్డి


మునుగోడు: అయోధ్య శ్రీరాముడి అక్షింతలతో ఊరేగింపుగా వెళ్తున్న కిష్టాపురం గ్రామస్తులు

చండూరు : అయోధ్య నుంచి తెచ్చిన శ్రీరాముడి అక్షింతలను శుక్రవారం చండూరు మండల కేంద్రంలో ఇంటింటికీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ అయోధ్య శ్రీరాముడి అక్షింతలను పంచడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని అన్నారు. కార్యక్రమంలో కోమటి వీరేశం, భూతరాజు శ్రీహరి, సోమ నరసింహ, రావిరాల శ్రీనివాస్, పిన్నింటి నరేందర్ రెడ్డి, పందుల సత్యం, తడకమళ్ల శ్రీధర్, తిరందాసు శ్రీనివాస్, సోమశంకర్, బొబ్బలి శివ, కోమటి ఓంకారం, వెంకన్న, వినోద్, గణేష్, శ్రవణ్, రాము తదితరులు పాల్గొన్నారు.

కిష్టాపురంలో..

మునుగోడు: మండలంలోని కిష్టాపురం గ్రామంలో శుక్రవారం అయోధ్య శ్రీరాముడి అక్షింతలను ఇంటింటికీ పంపిణీ చేశారు. ముందుగా ఆ గ్రామానికి చేరుకున్న అక్షింతలను ప్రజాప్రతినిధులు, ప్రజలు భక్తిశ్రద్ధలతో భజనలు చేస్తూ ఊరేగింపుగా ర్యాలీ తీశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నందిపాటి రాధరమేష్, ఎంపీటీసీ భీమనపల్లి సైదులు, చండూరు మార్కెట్ వైస్ చైర్మన్ జాజుల అంజయ్య గౌడ్, ఉప సర్పంచ్ ఆకుల అనిల్, బీజేపీ జిల్లా కార్యదర్శి వేదాంతం గోపీనాథ్, సురిగి నర్సింహగౌడ్, పోగుల సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ: మండలంలోని రాంరెడ్డిపల్లి గ్రామంలో శుక్రవారం అయోధ్య శ్రీరాముడి అక్షింతలను ఆ గ్రామ అయ్యప్ప మాలధారులు, ఆంజనేయస్వామి ఆలయం వద్ద పంపిణీ చేశారు. కార్యక్రమంలో పగిళ్ల వెంకటేష్, ఐతగోని శ్రీను, మోర వెంకటయ్య, పాముల నర్సింహ, పగిళ్ల లింగస్వామి, పర్వతగిరి నర్సింహ, బల్సుల సోమయ్య, పొగాకు సత్యనారాయణ, కారింగు దేవేందర్, పాండు, సందీప్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో సుదర్శన నారసింహ యాగం


సుదర్శన నారసింహ యాగం నిర్వహిస్తున్న వేద పండితులు

రామగిరి(నల్లగొండ): నల్లగొండ పట్టణంలోని సిద్ధార్థ కాలనీలో గల శ్రీ భూనీల సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం సుదర్శన నారసింహ యాగం నిర్వహించారు. ఉదయం సుప్రభాత సేవ తిరువారాధన ద్రావిడ పారాయణం, పాశురానుసందానం నిర్వహించారు. అనంతరం వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య సుదర్శన నారసింహ యాగం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మల్లారావు, శ్యాంసుందర్, లక్ష్మీనారాయణరావు, నారాయణరెడ్డి, సత్యనారాయణరెడ్డి, యాదగిరిరెడ్డి, శారద, మంజుల, సునీత, ప్రభావతి, సౌజన్య, వేద పండితుడు ఉమాకాంత్, అర్చకుడు శ్రీధరాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం

చిట్యాల: మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో దివీస్ లాబొరేటరీస్ ఆధ్వర్యంలో శుక్రవారం జెడ్పీహెచ్ఎస్, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆ గ్రామ పంచాయతీ సర్పంచ్ రత్నం పుష్పనర్సింహ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ దివీస్ పరిశ్రమ యజమాన్యం ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు ఆరోగ్య పరిరక్షణకు ఉచిత వైద్య శిబిరాలు, పౌష్టికాహారం అందించడం అభినందనీయమన్నారు. విద్యార్థులకు వైద్యులు పలు రకాల వైద్య పరీక్షలు చేసి అవసరమైనవారికి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కొండకింది అంజిరెడ్డి, వెంకట్ రెడ్డి, దివీస్ సీఎస్ఆర్ ఇన్‌చార్జ్ వల్లూరి వెంకటరాజు, ఎస్.సాయికృష్ణ పాల్గొన్నారు.


వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్

క్యాలెండర్ ఆవిష్కరణ

చండూరు : స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పీఆర్‌టీయూ నూతన సంవత్సర క్యాలెండర్‌ను శుక్రవారం చండూర్ మున్సిపల్ కమిషనర్ కరణ్ ఆవిష్కరించారు. పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు ఫణికుమార్, ప్రధాన కార్యదర్శి కాలం నారాయణరెడ్డి, ఎంఈఓ గురువారావు, పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు ఎడ్ల భిక్షం, మండల ప్రధాన కార్యదర్శి వలీబాష, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, వి.నాగరాజు, పిల్లి యాదగిరి, మండల శాఖ గౌరవాధ్యక్షుడు భాస్కర్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ టీఎస్ ఆధ్వర్యంలో..

మర్రిగూడ: మండలంలోని యరగండ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పీఆర్‌టీయూ టీఎస్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను శుక్రవారం ఎంఈఓ గురువారావు, ఎఫ్ఎల్ఎస్ నోడల్ అధికారి బిట్టు శ్రీను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎస్.అంజయ్య, శివస్వరూపరాణి, సంఘం మండల అధ్యక్షుడు పాల్వాయి వెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మాస బాలరాజు, సభ్యులు సలీం, కళాశ్రీనివాస్, కృపాచారి, వహీద్, బాలాజీ, ప్రవీణ్, విఠల్, అంజయ్య, శ్రీనివాస్‌రెడ్డి, నాగయ్య, పలువురు ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

రేషన్ కార్డుల దరఖాస్తులు నిరంతర ప్రక్రియ


నార్కట్‌పల్లి: దరఖాస్తులు స్వీకరిస్తున్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

నార్కట్‌పల్లి: రేషన్ కార్డుల దరఖాస్తు నిరంతర ప్రక్రియ అని, అర్హులైన ప్రతిఒక్కరూ నిరంతరం దరఖాస్తు చేసుకోవచ్చని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. శుక్రవారం ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా నార్కట్‌పల్లి మండలంలోని అమ్మనబోలు, దాసరిగూడెం, తిరుమలగిరి గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు. ఎమ్మెల్యే అమ్మనబోలు గ్రామంలో పాల్గొని ప్రజలకు నుంచి దరఖాస్తులను స్వీకరించి మాట్లాడారు. మండల ప్రత్యేక అధికారి వెంకయ్య, ఎంపీడీఓ జి.యాదగిరి, తహసీల్దార్ పద్మ, సూపరింటెండెంట్ ప్రదీప్, మోహన్, గిరి ప్రసాద్, ఆర్ఐ తరుణ్, సర్పంచ్ బద్దం వరలక్ష్మి రాంరెడ్డి, ఎంపీటీసీ సైదులు తదితరులు పాల్గొన్నారు.

చేనేత సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి

నార్కట్‌పల్లి మండలంలోని అమ్మనబోలు గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వేముల వీరేశాన్ని ఆ గ్రామంలోని చేనేత కార్మికులు కలిసి తమ సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమలలో పోచం వెంకటేశ్వర్లు, రాపోలు వెంకటేశం, వనం మారకొండయ్య, దేవలపల్లి మల్లేశ్, రామలింగయ్య, యాదగిరి, సోమనాథం పాల్గొన్నారు.

ప్రజా పాలనను సద్వినియోగం చేసుకోవాలి

కేతేపల్లి: అర్హులైన పేదలకు అభయహస్తం ఆరు గ్యారంటీ పథకాలను అందజేసేందుకు ప్రభుత్వం గ్రామాల్లో నిర్వహిస్తున్న ప్రజా పాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే వేముల వీరేశం కోరారు. కేతేపల్లి మండలంలోని కొండకిందిగూడెం గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో ఎమ్మెల్యే పాల్గొని దరఖాస్తులు స్వీకరించారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేయాలనే సంకల్పంతోనే దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఎంపీపీ పెరుమాళ్ల శేఖర్, పీఏసీఎస్ చైర్మన్ బోళ్ల వెంకట్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ గోలిమంజుల వేణుమాధవరెడ్డి, తహసీల్దారు ఎన్.మధుసూదన్‌రెడ్డి, ఎంపీడీఓ హరికృష్ణ, మేరెడ్డి ప్రవీణ్‌రెడ్డి, దోనాల సాయిరెడ్డి, లగిశెట్టి శేఖర్ పాల్గొన్నారు.

నకిరేకల్ మండలంలో..

నకిరేకల్ : మండలంలోని వల్లాభాపురం, పాలెం గ్రామాల్లో శుక్రవారం ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవిగంగాధర్‌రావు పాల్గొని అధికారులతో కలిసి దరఖాస్తులు స్వీకరించారు. ఎంపీడీఓ రమేష్ దీన్‌దయాళ్, తహసీల్దార్ ప్రసాద్‌నాయక్, సర్పంచులు ఏకుల కవితా విజయ్‌కుమార్, మల్లెబోయిన జయమ్మయాదగిరి, ఎంపీటీసీ యాస్మీన్, ఉప సర్పంచ్‌లు నయీం, మల్లారెడ్డి పాల్గొన్నారు.

కట్టంగూర్ మండలంలో..

కట్టంగూర్: ప్రభుత్వ పథకాలను అర్హులు సద్వినియోగం చేసుకోవాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని ఎరసానిగూడెం, పామనగుండ్ల, కట్టంగూర్, గార్లబాయిగూడెం గ్రామాల్లో అధికారులు గ్రామ సభలు నిర్వహించారు. ఎమ్మెల్యే కట్టంగూర్ గ్రామ సభలో పాల్గొని మాట్లాడి అధికారులతో కలిసి దరఖాస్తులను స్వీకరించారు. ఎంపీపీ జెల్లా ముత్తిలింగయ్య, మండల నోడల్ అధికారి విజయేందర్‌రెడ్డి, సర్పంచ్‌లు చెనగోని సతీష్, వడ్డె సైదిరెడ్డి, బోడ సరిత, సిలిగిరెడ్డి వినోద శేఖర్‌రెడ్డి, తహసీల్దార్ స్వప్న, ఎంపీడీఓ సునిత, ఎంపీఓ అథర్‌ఫర్వేజ్, మాజీ జెడ్పీటీసీలు సుంకరబోయిన నర్సింహ, మాద యాదగిరి, ఎంపీటీసీలు ఎడ్ల పద్మ, రెడ్డిపల్లి సాగర్ తదితరులు పాల్గొన్నారు.


నకిరేకల్: వల్లాభాపురంలో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎంపీపీ శ్రీదేవి


నల్లగొండ: దరఖాస్తులు స్వీకరిస్తున్న మున్సిపల్ కమిషనర్ కందుకూరి వెంకటేశ్వర్లు

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం

శాలిగౌరారం: అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలను అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని జెడ్పీటీసీ ఎర్ర రణీల అన్నారు. మండలంలోని ఆకారం, గురుజాల, ఎస్‌జి కొత్తపల్లి గ్రామాల్లో ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఆకారం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఆకారంలో 1193 దరఖాస్తులు, గురుజాలలో 767, ఎస్‌జి కొత్తపల్లిలో 600 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. తహసీల్దార్ పాల్‌సింగ్, ఎంపీడీఓ లక్ష్మయ్య, ఎంపీఓ సుధాకర్, సర్పంచ్‌లు కందాల సమరంరెడ్డి, గుండా శ్రీనివాసులు, ఓగోటి మల్లమ్మ, ఆకారం, గురుజాల ఎంపీటీసీలు వలిశెట్టి చంద్రకళ, నక్క శంకరమ్మ తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ మండలంలో 14,198 దరఖాస్తులు

నల్లగొండ రూరల్: నల్లగొండ మండలంలోని 31 గ్రామాల నుంచి 14,198 దరఖాస్తులు అందాయి. ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. నల్లగొండ పట్టణంలోని పదో వార్డు దేవరకొండ రోడ్డులో ప్రజా పాలన దరఖాస్తులను శుక్రవారం వార్డు ఆఫీసర్ ఆర్. మహేష్ స్వీకరించారు.

నీలగిరిలో 38 వేల దరఖాస్తులు

నల్లగొండ టూటౌన్: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న ఆరు గ్యారంటీల పథకాల కోసం నీలగిరి పట్టణంలో 38 వేల వరకు దరఖాస్తులు వచ్చినట్లు మున్సిపల్ కమిషనర్ కందుకూరి వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం నీలగిరి పట్టణంలోని వివిధ వార్డుల్లో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 48 వార్డుల్లో ప్రతిరోజు ప్రజా పాలన కార్యక్రమం కింద దరఖాస్తులు తీసుకుంటున్నట్లు తెలిపారు. అర్హులైన వారందరూ ఈ నెల 6వ తేదీలోగా ఆయా వార్డుల్లో ఏర్పాటు చేసిన కౌంటర్ల వద్ద మున్సిపల్ సిబ్బందికి దరఖాస్తులు అందజేయాలని కోరారు. రేషన్ కార్డు కోసం ప్రత్యేకంగా దరఖాస్తు ఫారాలు లేవని, తెల్ల కాగితం మీద రాసి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈఈ రాములు, ఏసీపీ నాగిరెడ్డి, ఆయా వార్డుల కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

39వ వార్డులో ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ

నల్లగొండ: ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నల్లగొండ పట్టణంలోని 39వ వార్డులో మున్సిపల్ కమిషనర్ కందుకూరి వెంకటేశ్వర్లు పాల్గొని ప్రజల నుంచి అభయ హస్తం దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ దాసరి గోపమ్మ సాయి, వార్డు అధికారి అనిల్‌కుమార్, ఏసీపీ నాగిరెడ్డి, ఈఈ రాములు, మేనేజర్ శైలజ, అంగన్‌వాడీ టీచర్లు, మెప్మా ఆర్పీలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

నాంపల్లి మండలంలో..

నాంపల్లి : మండల కేంద్రంతోపాటు ఎస్ లింగోటం, రేఖ్యతండా, జాన్‌తండా గ్రామాల్లో శుక్రవారం ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో మొత్తం 2530 దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. చండూర్ ఆర్డీఓ దామోదర్‌రావు, జెడ్పీటీసీ ఎలుగోటి వెంకటేశ్వర్‌రెడ్డి, తహసీల్దార్ దేవసింగ్, ఎంపీడీఓ శేషుకుమార్ తదితరులు పాల్గొన్నారు.


నాంపల్లిలో..


శాలిగౌరారం మండలం గురుజాలలో..


నల్లగొండలోని పదో వార్డులో దరఖాస్తులు స్వీకరిస్తున్న వార్డు అధికారి మహేష్

చేపల పెంపకం పరిశీలన

రామగిరి(నల్లగొండ): క్షేత్రస్థాయిలో పరిశోధన చేయడం ద్వారా విద్యార్థులకు విజ్ఞానం పెంపొందుతుందని ఎన్జీ కళాశాల జువాలజీ ఇన్‌చార్జ్ ఎస్.శ్రీనాథ్ పటేల్ అన్నారు. శుక్రవారం కళాశాలలోని పీజీ జువాలజీ విద్యార్థులు నడ్డివారిగూడెంలోని దేశీ ముర్రెల్ చేపల పెంపకాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా శ్రీనాథ్‌పటేల్ విద్యార్థులకు చేపల పెంపకంలో యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ జ్యోత్స్న, డాక్టర్ మోదాల మల్లేష్, సంతోష్‌కుమార్, సరిత, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.


ముర్రెల్ చేపను పరిశీలిస్తున్న ఎన్జీ కళాశాల విద్యార్థులు

క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నల్లగొండ: రోడ్డు వెడల్పు పనులు జరుగుతున్నందున నల్లగొండ పట్టణంలోని పలు ప్రాంతాల్లో శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ ఏడీఈ శంకరయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి 9 గంటల వరకు బస్టాండ్, ఆర్టీసీ కాలనీ ప్రాంతాల్లో, ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు బస్టాండ్, డాక్టర్స్ కాలనీ, అన్సారీ కాలనీ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఎంపీడీఓకు వినతి

మర్రిగూడ: మండలంలోని వెంకేపల్లి గ్రామ పంచాయతీ నిధుల దుర్వినియోగంపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆ గ్రామస్తులు శుక్రవారం ఎంపీడీఓ జె.వెంకటేశ్వర్‌రావుకు వినతిపత్రం అందజేశారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణ బిల్లుల్లో అవినీతి జరిగిందని, అవినీతికి పాల్పడిన సర్పంచ్‌పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నట్లు గ్రామస్తులు తెలిపారు. పారమల్ల లింగయ్య, జి.ఎల్లయ్య, యాదయ్య, ఇబ్రహీం, శ్రీను, రఫీక్ పాల్గొన్నారు.

పట్టణాల్లో ఉపాధి హామీ అమలు చేయాలి

నల్లగొండ టౌన్: పట్టణ ప్రాంతాల్లో కూడా ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలని సీపీఎం పట్టణ కార్యదర్శి ఎండీ సలీం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం నల్లగొండ పట్టణంలోని 11వ వార్డులో నిర్వహించిన పట్టణ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను కాలయాపన చేయకుండా త్వరితగతిన అమలు చేయాలని డిమాండ్ చేశారు. దండెంపల్లి సత్తయ్య, సరోజ, పనస చంద్రయ్య, మారయ్య, యాదయ్య, పల్లె నగేష్, కృష్ణ, చంద్రబాబు, జానమ్మ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు అవగాహన

నల్లగొండ : జిల్లా కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో శుక్రవారం విద్యార్థినులకు ఉమెన్ ఎంపవర్‌మెంట్‌పై ప్రిన్సిపాల్ షేక్ సుల్తానా అవగాహన కల్పించారు. కేంద్ర ప్రభుత్వం వ్యాపారులకు అందిస్తున్న పీఎంఈజీపీ, ముద్ర రుణాలపై డిపార్ట్‌మెంట్ ఆఫ్ కామర్స్ ఇన్‌చార్జ్ ఎన్.అపర్ణ వివరించారు. బి.సత్యవతి, నవీన్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.ఎన్.హిమాజ, ఉపాధ్యాయులు నీలిమ, జ్యోత్స్న, లీలారాణి, హరిత, స్వాతి పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ అందజేత



స్టడీ మెటీరియల్‌తో విద్యార్థినులు

కనగల్: మండలంలోని ఏడు జిల్లా పరిషత్ పాఠశాలలతోపాటు కనగల్ కేజీబీవీలో చదువుతున్న మొత్తం 230 మంది పదో తరగతి విద్యార్థులకు శుక్రవారం కస్తూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ శ్రీ చరణ్ మాట్లాడుతూ విద్యార్థులు స్టడీ మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తిరందాస్ సంతోష్‌కుమార్, సమ్మిడి నవీన్‌రెడ్డి, జహంగీర్, పగిడిపాటి ప్రవీణ్‌లు పాల్గొన్నారు.

8న కలెక్టరేట్ ఎదుట దీక్ష

నల్లగొండ టౌన్: దళిత బంధు పథకం మంజూరైన వారికి వెంటనే గ్రౌండింగ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 8న లబ్ధిదారులతో కలిసి కలెక్టరేట్ ఎదుట దీక్ష నిర్వహించనున్నట్లు దళిత బంధు సాధన సమితి జిల్లా కన్వీనర్ పాలడుగు నాగార్జున శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గత ప్రభుత్వం దళిత బంధు కోసం అర్హులను ఎంపిక చేసి ప్రొసీడింగ్‌లు కూడా అందజేసిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం పథకాన్ని అమలు చేయకుండా పక్కన పెట్టడం సరికాదన్నారు.

జననీ ఫౌండేషన్ వితరణ


షూ అందజేస్తున్న బద్దం సుధీర్

రామగిరి(నల్లగొండ): తిప్పర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు జననీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఫౌండేషన్ చైర్మన్ బద్దం సుధీర్ షూ, బెల్ట్, టైలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆదిమూలం సురేష్, తండు సతీష్, చింతకుంట్ల రవి, చింతకుంట్ల నాగరాజు, సాగర్, శ్రీను, గోపి, లవిశెట్టి లక్ష్మణ్, నాగరాజు, విజ్ఞాన్, సైదులు, సాయి శోభన్, బంటి, చిన్ను పాల్గొన్నారు.

పాదయాత్రకు స్వాగతం

నకిరేకల్ : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో చెర్వుగట్టు రామలింగేశ్వర స్వామికి మొక్కు చెల్లించేందుకు నకిరేకల్ మండలం పాలెం గ్రామానికి చెందిన ఓయూ జేఏసీ వైస్ చైర్మన్ నోముల శేషు ఆధ్వర్యంలో ఓయూ నుంచి చేపట్టిన పాదయాత్ర శుక్రవారం నకిరేకల్‌కు చేరుకుంది. యాత్రకు స్థానిక నేతలు స్వాగతం పలికారు. వలిగొండ నర్సింహ, కొమ్మనబోయిన సైదులు, సందీప్, సతీష్, వెంకటచారి, శ్యాంసుందర్, రామకృష్ణ పాల్గొన్నారు.